31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 08 మే 2026 పేజీలు : 8

## రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుంది

- కౌశిక్ రెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటు
- కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు రాజకీయాలతో బిఆర్ఎస్ను అణిచివేయలేరు..
- దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఏ1గా బండి సంజయ్ పై విచారణ చేపట్టాలి
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుందని, కౌశికెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటని, కాంగ్రెస్-బీజేపీ కుమ్మక్కు రాజకీయాలతో బిఆర్ఎస్ను అణిచివేయలేరని, భౌతిక దాడులతో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారని,

## దివ్యాంగులకు అండగా ఉంటాం

- అర్హులందరికీ త్వరలో ఉపకరణాలు అందిస్తాం
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు త్వరలో సైకిల్ పంపిణీ చేస్తాం
- దివ్యాంగులకు సేవలందిస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,
- అధికారులకు అభినందనలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్







**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 07 :** దివ్యాంగులకు అండగా ఉంటామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు.ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ సీఎస్ఆర్ కింద దివ్యాంగులకు రూ. 83 లక్షల విలువైన 813 ఉపకరణాలు అందించగా, జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సినారే కళామందిరంలో గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ముందుగా -2లో



### సుందరకాండను

## ప్రతి ఒక్కరూ పటించాలి

**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 07 :** భక్తితో సమాజంలో మెదలాలని తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఒ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వారి పరివారంతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో వారి సారథ్యంలో బ్రహ్మశ్రీ డా.గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహింపబడేటువంటి సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞాన్ని వేడుకగా సాంప్రదాయబద్ధంగా శ్రీరాముడికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయణంలోని సుందరకాండ కు ప్రత్యేకత ఉన్నదని మరియు రామాయణం యొక్క విశిష్టతను తెలియపరచినటువంటి సుందరకాండని ప్రతి ఒక్కరూ పటించాలని మరియు తెలుసుకోవాలని వారు చెప్పారు. వాల్మీకి మహర్షి రచించినటువంటి సుందరకాండ ద్వారా రామాయణం మొత్తం తెలుసుకోగలుగుతామని మరియు సీతను కనుగొనేందుకు హనుమంతుడు చేసినటువంటి ప్రయత్నాలను చాలా చక్కగా తెలుసుకోవచ్చుని -2లో

## కరీంనగర్‌లో రాజకీయ ఉద్రిక్తత

- బండి సంజయ్ పై పాడి కౌశిక్ తీవ్రవ్యాఖ్యలు
- గంగుల క్యాంప్ ఆఫీస్ పై బీజేపీ దాడి
- కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం రంగంలోకి పోలీసులు



**చురకలు కరీంనగర్ బ్యూరో :** కరీంనగర్లో రాజకీయ యుద్ధం మొదలైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ను ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో వీధుల్లోకి వచ్చాయి. పెద్ద ఎత్తున తరలివచ్చిన బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో కౌశిక్ రెడ్డి కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బండి సంజయ్పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్దకు భారీగా చేరుకున్న కార్యకర్తలను అడ్డుకోవడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో పోలీసులు బీజేపీ శ్రేణులపై లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. ఈ తోపులాటలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్ద భారీగా పోలీస్ బలగాలను మోహరించారు. కరీంనగర్ పట్టణంలో అదనపు సిబ్బందితో నిఘా పెంచారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు, దానికి నిరసనగా బీజేపీ శ్రేణులు చేసిన దాడితో జిల్లాలో రాజకీయ వాతావరణం -2లో

### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను

## వేగవంతంగా పూర్తి చేయాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయ్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. యాసంగి (రబీ) వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, రవాణా తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, బి. సత్య ప్రసాద్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాసంగి రబీ (2025-26) వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. -2లో

## ఎమ్మెల్యే పై దాడి తీవ్రంగా ఖండించిన పీఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి

**చురకలు విలేఖరి వీణవంక మే 07 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై బీజేపీ శ్రేణులుదాడి నీ ఖండించిన పిఏసిఎస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నారు.వీణవంక మండలం ఎలబాక గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు లేద అని ప్రశ్నించారు.ఎమ్మెల్యేలకు లేని రక్షణ సామాన్య ప్రజలకు రక్షణ ఉంటుందా అన్నారు. కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని,లా అండ్ ఆర్డర్ ఫెయిల్ అయిందని కనీసం కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ ఒక రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదని మాట్లాడరు.అభివృద్ధిపై చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. అభివృద్ధిపై చర్చకు రావాలి గాని వారి బిజెపి నాయకులు పంపించి దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.ఇలాంటి మళ్ళీ పురాతమైతే సహించలేదని హెచ్చరించారు.మాజీ సర్పంచ్లు పింగళి కోమల్ రెడ్డి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి,సాయిరెడ్డి, డైరెక్టర్లు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో రాజకీయ ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి....** ఒక్కసారిగా వేడెక్కింది. గంగుల ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టేందుకు పాడి కౌశిక్ రెడ్డి రాగా.. బీజేపీ శ్రేణులు ఆ కార్యాలయంపై దాడి చేశారు. లోపల కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం కొనసాగుతుండగానే.. బీజేపీ కార్యకర్తలు కార్యాలయంపై దాడిచేశారు. బీఆర్ఎస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు."బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉంది"కరీంనగర్లో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో కేంద్రమంత్రి బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తంబాకులో డ్రగ్స్ కలిపి తినడం వల్లే బండి సంజయ్ కు బట్టతల వచ్చిందని దుయ్యబట్టారు. నోటికొచ్చినట్లు మాట్లాడటం తమకు కూడా చేతనవుతుందని, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. గతంలో ఆయన తన భార్య పుస్తెల్ని అమ్మి ఎన్నికల్లో పోటీ చేసినట్లు చెప్పారన్నారు. ఎన్నికల్లో బండిసంజయ్ పంచినద అవినీతి డబ్బా లేక రేవంత్ పంపిన డబ్బా అని ప్రశ్నించారు. కేటీఆర్ పై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఏ అంశం మీదనైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని కౌశిక్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ టెస్టుకు కేటీఆర్ ను తాను తీసుకొస్తానని, ఇందుకు బండి సంజయ్ కూడా సిద్ధం కావాలని సవాల్ చేశారు. బండి సంజయ్ కు డ్రగ్స్ అలవాటు ఉందని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహంతో దాడులకు పాల్పడ్డారు.

## సుందరకాండను ప్రతి ఒక్కరూ పటించాలి

**మొదటి పేజీ తరువాయి...** వారు చెప్పారు.సుమారు 2000 శ్లోకాలు కలిగినటువంటి సుందరకాండలో అత్యద్భుతంగా విషయాలు తెలపడం జరిగిందని వారు చెప్పారు.ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా విచ్చేసినటువంటి నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగాలి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సుందరకాండ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని మరియు ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని భక్తి భావంతో మెదడాలని మరియు తోటి వారికి సహాయపడాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయతను, ఓపికను పెంపొందించుకొని అభివృద్ధి వైపు పయనించాలని వారు చెప్పారు.మరో ఆత్మీయ అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు సకల బలశాలని మరియు రాముని కొలిచినటువంటి తీరు నేటికీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. సుందరకాండలోని విషయాల ద్వారా రామాయణం యొక్క ప్రాముఖ్యతను మనం తెలుసుకోగలుగుతామని వారు చెప్పారు. హనుమంతుడు అంకితభావానికి నిర్వచనమని మరియు భక్తి భావానికి స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ వొంటల సత్యనారాయణ రెడ్డి , పలువురు ఆలయాల కమిటీల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవచనం అనంతరం పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా చేసినటువంటి భజనలు భక్తి భావాన్ని పెంపొందించాయి మరియు ప్రాంగణాన్ని చక్కగా అలంకరించి పండుగ వాతావరణం వెల్లివిరిసే విధంగా చేశారు.

# దివ్యాంగులకు...

**మొదటి పేజీ తరువాయి....** జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినికిడి యంత్రాలు,బ్యాటరీ సైకిల్స్, సుగమ్య కేన్, స్మార్ట్ ఫోన్, ఇతర పరికరాలు అందజేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని, దివ్యాంగుల కోసం రూ. 1600 కోట్లు వెచ్చిందని తెలిపారు. దివ్యాం గులకు ఇప్పటికే సహాయ పరికరాలు ఇచ్చామని, భవిష్య త్తులో అర్హులందరికీ ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. ఎంతో మంది దివ్యాంగులు ఆత్మ స్థైర్యం, మనోధైర్యంతో ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. దివ్యాంగులకు అందరూ మద్దతుగా ఉండాలని, వారిలో స్ఫూర్తి నింపాలని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం ఇస్తున్నామని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెరగాలని, డ్రాప్ ఔట్ ఉండవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఈ మేరకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది కూడా సైకిల్ లు ఇస్తామని, ఈ ఏడాది 15 వేలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దివ్యాంగులు సంక్షేమానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులకు అభినందనలు తెలియజేశారు.

**ఉపకరణాలతో మరింత ముందుకు వెళ్లాలి:**

శిబిరంలో పంపిణీ చేసే ఉపకరణాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సుగమ్య భారత్ ... స్వశక్త భారత్ లో భాగంగా దేశ నిర్మాణం, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు జిల్లాలో ఆరు శిబిరాలు ఏర్పాటు చేశామని, వైద్య పరీక్షలు చేయించి అర్హులను గుర్తించామని తెలిపారు. ఈ ఉప కరణాలతో దివ్యాంగులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో 10 మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో యూ డీ ఐ డీ కేంద్రంలో అన్ని వసతులు కల్పించామని, వైకల్య నిర్ధారణ పరీక్షలు ప్రతి నెలా చేయిస్తున్నామని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ లో మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు హెల్ప్ డెస్క్, దివ్యాంగులకు సహాయం అందించామని గుర్తు చేశారు. సిరిసిల్లలోని డే కేర్ సెంటర్ లో సేవలను దివ్యాంగులు ఉపయోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారాణి,ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఐఓసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ వినీత్ కౌల్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సీఎస్ ఆర్ హెడ్ హైదరాబాద్ కైలాస్ కాంత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ సీఈవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతుంది

**మొదటి పేజీ తరువాయి....** దాడి చేసిన వారిని అరెస్టు చేసి ఏ1 గా బండి సంజయ్ పై విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావా వసంత, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, వైస్ చైర్మన్ హరిచరన్ రావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా జీవన్రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ను పాత్రికేయులు చిట్చాట్ లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా సీఎం రేవంత్ రెడ్డితో బండి సంజయ్ అంతర్గతంగా ఒప్పందాలు వారికే తెలియాలని, కాందిశీకుల వివరాలు అవసరమైనప్పుడు బయట పెడతామంటే బండి సంజయ్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని, కాందిశీకులు అంటే.. దొంగతనం బయట పెట్టినట్లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాటలు మానవత్వం ఉన్న మనిషి ఎవరు మాట్లాడని భాష మాట్లాడారని, బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విమర్శలు సభ్య సమాజం అంగీకరించేలా ఉండాలని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీసులో, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి సభ్య సమాజానికి సిగ్గు చేటన్నారు. కరీంనగర్ దొంగతనం జరిగి ఐదు రోజులు గడుస్తున్నా, దొంగలను పట్టుకోలేకపోయారని, రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా...లేదా అని, రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతోందన్నారు. కుమ్మక్కు రాజకీయాలతో గన్ కల్చర్ ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్ర హోం శాఖ మంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో హోమ్ శాఖ సహాయ మంత్రి కుమ్మకై వారి వైఫల్యాలను ఎండగడితే కౌశిక్ రెడ్డి పై దాడి, హత్య ప్రయత్నం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయ పరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని, ప్రతి విమర్శలు చేసే అవకాశం ఉండగా భౌతిక దాడులతో కరీంనగర్ లో బండి సంజయ్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. మోడీ నేర్పిన పాఠాలు ఇవేనా..అని నిలదీశారని, దాడి చేసిన వారిని ప్రోత్సహిస్తున్న కేంద్ర హోమ్ శాఖ సహా మంత్రి బండి సంజయ్ను ఏ 1 గా చేర్చి విచారణ చేపట్టాలన్నారు. హింసతో బిఆర్ఎస్ పార్టీని అణచివేయలని చూస్తే మీతో కాదు.. ఎవరితో కాదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీని ఎదిరించడం కాంగ్రెస్ కు సాధ్యం కావడం లేదని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. దేశంలో టెర్రరిజాన్ని అంతమొందిచామని గొప్పలు చెబుతున్న బీజేపీ కరీంనగర్ లో ప్రోత్సహి స్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను...

**మొదటి పేజీ తరువాయి..**ముఖ్యంగా గన్నీ బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని పేర్కొన్నారు. ధాన్యం నిల్వలు మరియు రవాణా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం మిల్లులకు తరలింపు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పూర్తి స్థాయిలో అందేలా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారుల నుండి జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు తెలిపిన వివరాలకు వాస్తవంగా క్షేత్రస్థాయి లో ఉన్న పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బంది కలుగుతే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కాకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా పని చేస్తూ కొనుగోళ్లు విజయవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులకు కావలసిన సదుపాయాలు కల్పిస్తామని అలాగే రైస్ మిల్లర్లు తెలిపిన క్రమంగా రైస్ మిల్లలో అన్లోడ్ జరుగుతలేదని, కొన్ని లారీలు గంటల తరబడి మిల్లుల వద్ద వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ఎక్కడ కూడా ధాన్యం బస్తాలు కటింగ్ కానీ లారీలు ఆపడం కానీ జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత వారం కంటే ఇప్పటికి కొంత మెరుగైన పరిస్థితి ఉందని, రానున్న అకాల వర్షాల దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు అందరూ హమాలీలను పెంచుకొని వీలైనంతవరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని మరియు అధికారులకు సహకరిస్తూ వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల నుంచి వచ్చిన యాసంగి (రబీ) ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసి, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసంమైన సిబ్బంది, రవాణా వాహనాలు, హమాలీలు అందుబాటులో ఉంచి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# యంత్రీకరణపీఎం కుసుమ్‌పైన అవగాహన సమావేశం

**చురకలు ప్రతినిధి,ఇబ్రహీంపట్నం, మే 07 :** ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల రైతు వేదికలో గురువారం వ్యవసాయ యాంత్రీకరణ డ్రోన్స్,పీఎం కూసుమ్ పథకాల పైన వ్యవసాయ , ఎలక్ట్రిసిటీ శాఖ ల ఆధ్వర్యంలో సంయుక్త రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం గురించి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ, ఎంపిక చిన్న సన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీ పైన



వ్యవసాయ పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు.రైతులు యంత్రికరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,వ్యవసాయంలో డ్రోన్లు వాడడం ద్వారా కూలీల కొరతని అధిగమించవచ్చు అందుకోసమని యాంత్రికరణ వైపు మల్లాలి అని ఈ సందర్భంగా రైతులకి సూచించారు. ఎలక్ట్రిసిటీ ఏఈ శ్రీధర్ మాట్లాడుతూ గృహ జ్యోతి, 24 గంటల ఉచిత కరెంట్, పొలం బాట, పీఎం కూసుమ్,పీఎం సూర్యఘర్ యోజన,విద్యుత్ ప్రజావాణి, ట్రాన్స్ఫార్మర్ ల సామర్థ్యం పెంపు తదితర అంశాల పైన అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి సర్పంచ్ లు బద్దం గోపి, పొనకంటి వెంకట్, ఉప సర్పంచులు నాంపల్లి రమేష్, బర్మా మల్లయ్య, ఏఈఓ లు వినోద్, సాగర్, సాయికృప ,రవళిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం...

**- వర్షంతో ఆందోళనలో రైతులు**
**- తుకం వేగంగా చేయ్యలంటున్న రైతులు**
**- నిర్వహాకుల ను నిలదిసిన రైతులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (07) :** రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే దశలో ఆకాల వర్షంతో రైతన్న ల్లో గుబులు మొదలైంది.వాతావరణంలో మార్పులతో రైతులకుకంటి మీద కునుకు లేకుండా పోతోంది.ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటుండంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వరి కోతలు కోసిన రైతులు వెంటవెంటనే ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు.ఈ సమయం లో వర్షాలు పడితే రైతులకు కోలుకోని విధంగా నష్టం వాటిల్లే ప్రమాదముందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ప్రతి ఏటా రైతులు నష్ట పోతూనేఉన్నారు. ప్రధానంగా పంట చేతికొచ్చే దశలోవీటి ప్రభావం అధికం గా ఉండటంతో నష్టం కూడా అధికం గానే జరిగే అవకాశం ఉంటుంది.

**వర్షాలు కురిసినట్లయితే పంట నష్టపోయి**

**ధాన్యం దిగుబడి తగ్గి రైతు నష్టం పోయే**

ప్రమాదం ఉంది.ఇప్పటికే పలు చోట్ల తేలికగా కురిసిన వర్షం తో దాన్యం తడిసింది.ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండీ,కోమటీ కోండపుర్,వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్ ,ఎర్రపుర్, ఇబ్రహింపట్నం, కేశాపుర్,



కోజన్ కోత్తుర్ 17గ్రామాల రైతులు వరి సాగు వైపే మొగ్గు చూపారు. కోనుగోలు కేంద్రలు సహకారసంఘల,సివిల్ సివిల్ సప్లైలో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నయి.మండలంలో మామిడి,నువ్వు తదితర పంటలు నష్టపోయాయి. వరిదాన్యం,మెక్కజోన్న పంటలు తాటిపత్రలు కప్పిన వర్షంకు తడిసాయి. కోనుగోలు చెసిన వాటిని వెంటనే తరలించాలనీ రైతులు కోరారు. ఇబ్రహింపట్నంలో కోనుగోలు కేంద్రంలో నిర్వహకులను రైతులు నిలదిశారు.



## కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఐఎస్వో ధ్రువీకరణ

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్ర మైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఐఎస్వో ధ్రువీకరణ లభించింది.ఆలయ పరిపాలన, భక్తుల కు అందిస్తున్న సేవలు,పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు,నిర్వహణ వ్యవస్థలను పరిశీలించిన అనంతరం ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఐఎస్వో ప్రతినిధులు రామలక్ష్మి, సత్యసాయి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అంజనారెడ్డి స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ ధ్రువీకరణ లభించడం విశేషమని ఈఓ ఎస్. అంజనారెడ్డి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు దర్శించుకునే



ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు ప్రసిద్ధి చెందింది.ఐఎస్వో ధ్రువీకరణ లభించడం ద్వారా ఆలయ సేవలకు మరింత విశ్వసనీయత, గుర్తింపు శలభించినట్లు భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## బీర్పూర్‌లో రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 4 :** బీర్పూర్ రైతు వేదికలో గురువారం రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా పలు వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. రైతులకు మట్టి పరీక్షల అవశ్యకత, మట్టి నమూనాల సేకరణ విధానం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల సిఫారసు మరియు యూరియాని సిఫరాసు మేరకు వాడటం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్‌లో గిరాకీ ఉన్న సన్న రకం వరి రకాలు పండించడం,సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, సాగు నీటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు.పచ్చిరొట్ట పైర్లు సాగు చేసుకోవాలని,పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోకలియ దున్నే పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తిరుపతి, వినోద్,శిరీష,హెచ్ఐవో రాజేష్, ఏఈ శ్రీనివాస్,లైన్మెన్లు,సర్పంచ్‌లు హరీష్ ఉపసర్పంచ్ జితేందర్, ప్రజాప్రతి నిధులు,క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గజమాలతో జువ్వాడి నర్సింగరావును సన్మానించిన రైసోద్దీన్



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 07 :** తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా జువ్వాడి నర్సింగరావు నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైసోద్దీన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గజమాలతో సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా రైసోద్దీన్ మాట్లాడుతూ జువ్వాడి నర్సింగరావు చేస్తున్న సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జువ్వాడి నర్సింగరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్, కో-ఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, బర్ల వంశీ, సూరి, అజర్, కాసిఫ్, ఉమేష్ తదితరులు పాల్గొని జువ్వాడి నర్సింగరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో తిరుమంజనం నిర్వహణ



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 7 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 10, 11, 12 తేదీలలో జరగనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల పురస్కరించుకుని గురువారం ఆలయంలో తిరుమంజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా స్వామివారి మూలవిరాట్టును పవిత్ర వస్త్రంతో కప్పి ఆలయశుద్ధి కార్యక్రమా లు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తులను శుద్ధి చేసి, సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానాచారి కపిందర్,ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్,అభిలాష్,లక్ష్మణ్ ప్రసాద్,అరుణ్‌కుమార్ తదితర అర్చకులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు

**-తడిసిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేస్తాం**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** జగిత్యాల జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అధైర్య పడవద్దని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు, నిర్వాహకులు వర్షాలకు ధాన్యం కుప్పలు తడవకుండా టార్పాలిన్ కవర్లతో కప్పాలని, తడిచిన ధాన్యాన్ని తగినంత ఆరబెట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు ఉన్నందున రైతులు చెట్ల వద్ద, కరెంట్ స్తంబాల వద్ద ఉండకూడదని, ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా రైతులకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**-పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 :** ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవి ంద్ర అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం జగిత్యాల జిల్లాలో పర్యటించారు. 2025–26 యాసంగి (రబీ) సీజన్కు సంబంధించి జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పూడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని మరియు రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా మరియు రైతులకు అన్నిరకాల అవగాహనలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం సేకరణ ప్రక్రియలో జాప్యం జరగకుండా ఉండేందుకు మిల్ ట్యాగింగ్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని నూకపెల్లి గుణ గంగన్ రైస్ మిల్లును సందర్శించి, అక్కడ ధాన్యం నిల్వ సామర్థ్యం, మిల్లింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్(సిఎంఆర్) అప్పగించాలని మిల్లర్లకు సూచించారు. జిల్లా యంత్రాంగం మరియు పౌర సరఫరాల అధికారులు సమన్వయంతో పనిచేసి, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**-పౌరసరఫరాల కమిషనర్ ను కోరిన సిబ్బంది**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మే 7 :** పౌర సరఫరాల శాఖలో గత 16 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న తమను రెగ్యులర్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రను ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ స్టీఫెన్ రవీంద్రకు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ కార్యాలయాలు,ఎంఎల్ఎస్ పాయింట్లు, గోదాములు తదితర విభాగాలలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు.గత 16 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో,ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నప్పటికీ శాఖ పనితీరుకు కీలకంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర కార్యాలయంలో ఉన్న అన్ని సెక్షన్లను పీడీఎస్, సీఎంఆర్, వరి ధాన్యం రవాణా, ఎంఎల్ఎస్ పాయింట్ గన్నీస్ గోదాములు, అకౌంట్స్ సెక్షన్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ, బియ్యం నాణ్యత విషయంలో ఎటువంటి సమస్యలు రాకుండా విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తుది లెక్కలు సిద్ధం చేయుటకు తమ సెక్షన్ల ద్వారా అవసరమైన సమాచారాన్ని సంబంధిత అకౌంటెంట్లకు అందిస్తూ పూర్తి సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. అనేక ప్రభుత్వ శాఖల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన నేపథ్యంలో తమ సమస్యను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మధు, అజిత్ , కల్యాణ్, అరవింద్, సోమశేఖర్,, గంగాధర్, వంశీ తదితర ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కన్నతల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటేసిన కర్కశ కొడుకు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 7 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన కాముని లక్ష్మి (70) అనే వృద్ధ తల్లిని కొడుకు శ్రీనివాస్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. అయన సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది. అనంతరం సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో ఆ వృద్ధ తల్లి విలేకరులతో మాట్లాడుతూ నా భర్త మరణించిన పరిస్థితి లో నాకు ఆరుగురు కొడుకులు ఉన్నప్పటికీ వారు నన్ను పోషించడం లేదని, అనారోగ్యం తో ఉన్న నాకు ఎలాంటి వైద్య ఖర్చులు పెట్టడం లేదని,నా మూడవ కుమారుడు శ్రీనివాస్ నన్ను కొట్టి ఇంట్లోంచి గెంటి వేశాడని, రోదిస్తూ, వారిపై చర్యలు తీసుకోని నాకు న్యాయం కోసం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డీ ఓ కు ఫిర్యాదు చేయగా నా మూడో కొడుకు పై కేసు నమోదు చేశారని, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయం తో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తానని తెలిపింది. ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం సెక్షన్ 2(ఎ), సెక్షన్ 23 కింద తల్లి ని పోషించని కొడుకులపై, తల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటివేసిన మూడో కొడుకపై వృద్ధుల సంరక్షణ చట్టము కింద కేసు నమోదు అయినట్లు, తల్లి దండ్రుల ను నిరాధరణ కు గురిచేసే వారికి 6నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డీవో కు ఉందని, తల్లి దండ్రుల నుంచి కొడుకులు తీసుకున్న ఆస్తులను తిరిగి తల్లి దండ్రుల పేరిట మార్చేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి. సి. హన్మంత్ రెడ్డి,ప్రతి నిధులు గౌరి శెట్టి విశ్వనాథం, కే. సత్యనారాయణ, బొబ్బాటి కరుణ తదితరులున్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ,ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 07 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్క పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీ పనిచేస్తున్న కూలీలకు ,మజ్జిగ, ఓఆర్ ఎస్ ప్యాకెట్లను స్థానిక సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం పంపిణీ చేశారు.ఎండలు తీవ్రంగా ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బకు గురికాకుండా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి, వార్డు సభ్యులు బొడ్డు రమేష్, పోతురాజుల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో రైతు వారోత్సవాలు విజయవంతం



**చురకలు విలేకరి,గొల్లపల్లి,మే 7 :** ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కింద రైతు వారోత్సవాలు గురువారం గొల్లపల్లి రైతు వేదికలో నిర్వహించారు.ఈ సందర్భంగా పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల పై రైతులకు అవగాహన కల్పించారు.సౌర విద్యుత్ వినియోగం,వ్యవసాయరంగంలో దాని ప్రయోజనాలపై ప్రాక్టికల్గా అమలు చేసిన చిన్న వీడియోలను ప్రదర్శించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి. వరుణ్ కుమార్ మాట్లాడుతూ పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు.రైతులు ఈ పథకాల ద్వారా సౌర విద్యుత్తు వినియోగించి విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న మంచి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్, ఏఎంసి వైస్ చైర్మన్ పురపాటి రాజారెడ్డి,ఏడిఈ పి. వరుణ్ కుమార్, ఏఈ కె. రాకేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏవో కరుణ,రాపల్లి సర్పంచ్ బుర్ర సుధారాణి, గొల్లపల్లి ఉపసర్పంచ్ గురజాల బుచ్చన్న,విద్యుత్ శాఖ సిబ్బంది గొల్లపల్లి మండల రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంపై దాడి సరికాదు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మే 07 :** కరీంనగర్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ కార్యకర్తలు గురువారం జరిపిన దాడిని బిఆర్ఎస్ పార్టీ వెల్గటూర్ మండల నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు మానవతా విలువలు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నా రు. వీల్ల బాషా వీల్ల ఆలోచనలు ప్రజల మనోభావాలను దెబ్బతీ స్తున్నాయన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 7 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధర్మపురి ఆధ్వర్యంలో నేరేళ్ల, చిన్నపూర్ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, ధర్మపురి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య – లక్ష్మణ్ ల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు 17 శాతం తేమ, నాణ్యత ప్రమాణాల తో ధాన్యంను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర ఆ గ్రేడ్ రూ.2389 క్వింటాలు కి, సాధారణ రకం రూ.2369 క్వింటాలు కి పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల సర్పంచ్ కసారపు బాల గౌడ్,సహకార సంఘం ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం, డైరెక్టర్ లు జజాల లక్ష్మీ, నూర లక్ష్మీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మెరుగు పరుశురాం, తోట్ల రాజయ్య మండల పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, బుగ్గారం భూమేశ్వర్, ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు కాసరపు కొమురయ్య, చట్ట శ్రీనివాస్ మరియు రైతులు, నాయకులు,సహకార సంఘం సిఈఓ అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

# రైతన్నలు మద్దతు ధరకు వరి ధాన్యాన్ని విక్రయించాలి

**-మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సాబేరా బేగం గౌస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 07 :** వ్యవసాయ మార్కెట్ కమిటీ రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రైతుల కార్యక్రమంలో భాగంగా బొప్పాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సాబేరా బేగం మాట్లాడుతూ రైతులు తమ పండించిన పంటను తేమశాతం 17% మించకుండా చూసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తమ వరి ధాన్యాన్ని విక్రయించు కోవాలని సూచించారు.అలాగే పత్తి రైతన్నలకు పత్తిపై ఎటువంటి నీళ్ల చెల్లరాదని నీళ్ళు చల్లడం వలన రంగు మారి నాణ్యత దెబ్బతింటుందని తేమశాతం 8నుంచి 12 శాతం వరకు పత్తిని మాత్రమే కొనుగోలు చేయబడు తుందని విజ్ఞప్తి చేశారు.అలాగే రైతులకు ఈనామ్ యొక్క ప్రాముఖ్య, రైతన్నలతో పండించిన వ్యవసాయ ఉత్పత్తులను డిజిటల్ ప్లాట్ ఫారంపై ఆన్లైన్ ద్వారా అమ్మకాలు జరపచ్చని ఇది 14 ఏప్రిల్ 2016లో ప్రారంభించారని దీని ద్వారా వ్యాపారస్తుల గుత్తాధిపత్యం తగ్గి రైతుల కు ఎక్కువ ధర లభిస్తుందని సూచించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశు వైద్యశిబిరం వినియోగించుకో వాలని రైతులకు సూచించారు. బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి ఎల్లారెడ్డిపేట ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,పాలకవర్గ సభ్యులు,మండల అధికారులు,వ్యవసాయ శాస్త్రవేత్తలు ,ప్రజాప్రతినిధులు,బ్యాంక్ మేనేజర్లు, రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత

**-రైతు సంక్షేమంపై కేటీఆర్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది**

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే బిఆర్ఎస్ పని**

**-రైతుల సంక్షేమం పట్ల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది**


**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 7 :** హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రైతు సంక్షేమం గురించి కేటీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ఏలుబడిలో ఏనాడు రైతు సమస్యలను, రుణమాఫీ ని పట్టించుకోని కెసిఆర్, కేటీఆర్ లు ఈరోజు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని విజయ రమణారావు దుయ్యబట్టారు. ఏకకాలంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి దేశంలో చరిత్ర సృష్టించిందని అన్నారు. అయితే కేవలం 12 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ అబద్ధాలు మాట్లాడటం ఆయన నైజాన్ని తెలియజేస్తుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రుణమాఫీ జరిగిన తీరు రైతులు చెప్తారని ఆయన స్పష్టం చేశారు. వరి వేసుకుంటే ఉరే అని కెసిఆర్ మాట్లాడారని , పత్తి, సన్నవడ్ల పంటలు వేయడం పై అయోమయం సృష్టించి రైతులను ఆగం చేశారని అన్నారు. కానీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తే 1740 వేల కోట్ల బోనస్ ను చెల్లించి రైతులను ఆదుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నష్టాన్ని భరిస్తూ కూడా మార్క్ఫెడ్ ద్వారా మక్కలు కొనుగోలు చేస్తూ మద్దతు ధర చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నదని చెప్పారు. రైతు సంక్షేమమే ఊపిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే బీఆర్ఎస్ పనిగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో రైతులు పూర్తి సంతృప్తితో ఉండగా బీఆర్ఎస్ నేతలకు కడుపు మండుతోందన్నారు. ఎన్ని కుయుక్తులు పండినప్పటికీ రైతాంగం కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉంటారని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజుసారయ్య పాల్గొన్నారు.

## ఇంటర్ బోర్డు విలీనంపై ప్రభుత్వం పునరాలోచించాలి

**-ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, మే 7 :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం ఒక్కసారి పునరా లోచన చేయాలని తెలం గాణ ఎకనా మిక్స్ ఫోరం రాష్ట్రఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ ఒక ప్రకటనలో కోరారు.ప్రత్యేకంగా కొన సాగుతున్న ఇంటర్మీ డియట్ బోర్డును విలీనం చేయడం వల్ల విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక బోర్డు ఉండటం వల్లనే జాతీయ స్థాయి పరీక్షల్లో తెలుగు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తు న్నారన్నా రు.ఈ మార్పుల వల్ల అటు విద్యార్థులు ,ఇటు ఇంటర్ వ్యవస్థ లో పని చేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియకు షెడ్యూల్ ప్రకటించిన బోర్డు వెంటనే దానిని రద్దుచేయడం తగదన్నా రు.పాఠశాలల్లో కళాశాలలను విలీనం చేయడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని విలీనం పై మరోసారి మేధావులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## రిక్వెస్ట్ బస్ స్టాప్‌లో బస్సులను ఆపాలి




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 07 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ నగర్ చైతన్య యూత్ ఆధ్వర్యంలో రిక్వెస్ట్ బస్ స్టాఫ్ వద్ద బస్సులు ఆపాలని ఆర్కే ప్రొడక్షన్ ఆఫ్ లీగల్ రైట్స్ అండ్ వుమన్ రైట్స్ స్టేట్ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాలాబాయి ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.సిరిసిల్ల కామారెడ్డి కరీంనగర్ టీజీ ఆర్టీసీ డిపోల మేనేజర్లతోని ఫోన్‌లో లాల్ బాయి గురువారం మాట్లాడారు అక్కడ రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు చేసినప్పటికీ బస్సులను ఆపడం లేదని దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేస్తూ డిపో మేనేజర్‌లతో ఆయన మాట్లాడగా వారు వెంటనే స్పందించి తప్పకుండా ఆపుతామని చెప్పారని ఆయన తెలిపారు.

## దేవాలయ కొలనులో పడి హనుమాన్ దీక్షాపరుడు మృతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 07 :** గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం ముందున్న కొలనులో పడి హనుమాన్ దీక్షలో ఉన్న ఓ యువకుడు మృతి చెందాడు.కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అచ్చాయపల్లి గ్రామానికి చెందిన నీరాడి వినయ్ (16),సిద్దిపేటలోని తన అమ్మమ్మ వద్ద ఉంటున్నాడు . ఈ క్రమంలోనే హనుమాన్ దీక్ష తీసుకున్న వినయ్, మరో ఎనిమిది మంది తోటి స్వాములతో కలిసి మల్లారెడ్డిపేటలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ దర్శనాని కి వచ్చాడు.ఆలయ ప్రాంగణంలోని కొలనులో స్నానం చేసేందుకు దిగిన వినయ్ కు ఈతరాకపోవడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయాడు.గమనించిన తోటి వారు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.వినయ్ నీటిలో మునిగి ప్రాణాలు విడిచాడు.మృతదేహాన్ని వెలికితీసి శవపరీక్ష నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రెండు ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

**-టీటీడీ బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే కేటీఆర్‌ల పేరిట ఆలయంలో అర్చన**



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట మే 07 :** టిటిడి బోర్డు సమావేశంలో రెండు ఆలయముల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు.ఆమోదం తెలిపినందు కు కృతజ్ఞతగా,,,,,టీటీడీ బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్‌ల పేరిట శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయపూజారి బిట్కూరి నవీన్‌చార్యులు ప్రత్యేక పూజలు అర్చన చేశారు.సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కెటి రామారావు ప్రత్యేక చొరవతో సిరిసిల్ల పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయమునకు ఎల్లారెడ్డిపేట శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి టీటీడీ బోర్డు నిధులు మంజూరుకు ఆమోదం తెలిపినందుకు బిఆర్ఎస్ పార్టీనాయకులు ఎల్లారెడ్డిపేట.శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు కేటీఆర్‌కు పత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషిచేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావుకు టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడుకు సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజల తరఫున ఆలయ కమిటీ చైర్మన్ గుండం సుధాకర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అర్చన కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎలగంధుల నర్సింహులుతో పాటు ఆలయకమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 7 : బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో గురువారం** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షులు చింతం స్వామి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వంజరి అశోక్,అకెనపల్లి,బుచయ్యపల్లి సర్పంచులు సుధామల్ల వెంకటి,జాడి మహేశ్వర్ ,కాంగ్రెస్ నాయకులు ధరణి సత్యనారాయణ , పలువురు రైతులు పాల్గొన్నారు.

# రైతులు విద్యుత్ పథకాలను అందిపుచ్చుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 7 :** రైతులు విద్యుత్ రంగంలో కొత్త పథకాలను అందిపుచ్చుకోవాలని, పీఎం కుసుమ్ ఏ,పీఎం సూర్యగర్ పథకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యుత్ శాఖ,వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు.విద్యుత్ శాఖ డీఈ రాజేశం మాట్లాడుతూ రైతులకు విద్యుత్‌శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని,ఇలాంటి అవసరం ఉన్న ఎల్లవేళలా విద్యుత్ అధికారులను సంప్రదించాలని కోరారు.రైతులు అప్రమత్తంగా ఉంటూ విద్యుత్తు వ్యవసాయ పనిముట్లను వినియోగించుకోవాలని కోరారు.ఏమరు పాటు కారణంగా చాలామంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.పంపు చెట్ల వినియోగంలో,పొలం పనుల వద్ద రైతులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బెల్లంపల్లి వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కొందరు రైతులు పంటను వన్యప్రాణుల నుండి రక్షించుకునేందుకు విద్యుత్ కంచెను ఏర్పాటు చేస్తున్నారని, ఇది ప్రాణాంతకమని,వాటి వల్ల రైతులు, పశువులు మృత్యువాత పడుతున్నాయని చెప్పారు.ఈ విధానం చట్ట వ్యతిరేకమని, విద్యుత్ తీగలు పెట్టిన వారిపై కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. పంట పొలాల వద్ద రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బెల్లంపల్లి ఏడిఏ రాజనరేందర్ మాట్లాడుతూ డ్రోన్ వినియోగం పై అవగాహన కల్పించారు.ఆధునిక వ్యవసాయంలో డ్రోన్ల పాత్ర కీలకమని తెలిపారు.డ్రోన్లు ఉపయోగించడం ద్వారా ఖచ్చితమైన తక్కువ నీటితో ఎరువులు,పురుగు మందులను పిచికారి చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నాల, చంద్రవెల్లి,బట్వాన్పల్లి గ్రామాల సర్పంచులు రాజమ్మ,శ్రీనివాస్, రాజేష్‌లతో పాటు పలువు వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బ్లడ్ డొనేషన్‌ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 07 :** మనం ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడుతుందని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా నిర్మల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్త దానం వల్ల జరిగే నష్టమేమి ఉండదని, మన శరీరంలో కావలసినంత రక్తాన్ని తయారుచేసుకునే శక్తి రక్తకనాలకు ఉంటుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్నా రోడ్డు ప్రమాదాల్లో సమయానికి అవసరమైన రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్న వారు ఉన్నారని మనం చేసిన రక్త దానం అలాంటి వారికి ఉపయోగపడి వారి ప్రాణాలను కాపాడినవారని




తెలిపారు. వైద్యులు రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, రక్తదానం వల్ల ఎటువంటి హాని ఉండదని వివరించారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి నరేందర్ మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 07 :** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ ముత్యాల ప్రమీల బాలరాజ్ ఉప సర్పంచ్ ధర్మయ్య గౌడ్‌లు పాలకవర్గం సభ్యులు ఘనంగా గురువారం శాలువలతో సన్మానిశీచి మెమోంటోలు అందజేశారు.మొదటి బహుమతి మంగోలి దిప్తికి 1500. రెండవ బహుమతి షేక్ ఆర్బీన 1000,మూడవ బహుమతి బొమ్మడి



పావని 800 ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల కు కూడా నగదు రూపాయలు కీర్తన 1000, సాగరిక 800,తేజ శ్రీలకు 800 రూపాయలు అందజేశారు.ఇట్టి పారితోషికాలు ఉపసర్పంచ్ ధర్మయ్య గౌడ్,తన స్వంత ఖర్చులతో మెమోంటోలు శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ ముత్యాల ప్రమీల బాలరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ధర్మ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కొలువులు సాదించాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు. రామచంద్రశీ.మేఘన,స్రవంతి మాజీ సర్పంచులు మల్లేశం,నర్సాగౌడ్ మరియు కిషన్ శంకరయ్య, భూమయ్య, స్వామి,సురేష్,జాఫర్,దేవయ్య మహేష్, శ్రీనివాస్ ఇమ్మడి,రజాక్, శ్రీనివాస్, యూసఫ్ రమేష్ గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 55 కిలోల నకిలీ పత్తి విత్తనాల స్వాధీనం

**-వివరాలు వెల్లడించిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్**



**చురకలు ప్రతినిధి,మంచిర్యాల, మే 7 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పెరికపల్లి గ్రామంలోని కొండపల్లి రాజేశం ఇంట్లో నమ్మదగిన సమాచారం ప్రకారం 29.5 కిలోలు, నెన్నెల్ గ్రామంలో అటుక పురం సురేష్ ఇంట్లో 25.5 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక బెల్లంపల్లిరూరల్ సీఐ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలను తెలిపారు. పట్టుబడ్డ వీరిద్దరూ ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొటారు. శ్రీనివాస రావు అనే వ్యక్తి నుండి నకిలీ విత్తనాలు కొని ఎక్కువ ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. పట్టుబడ్డ 55కిలోల నకిలీవిత్తనాల విలువ రూ 1,32,000వరకు ఉంటుందని తెలిపారు.రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దని ఫెర్టిలైజర్ల లో విత్తనాలు కొన్న వెంటనే రసీదు పొందాలని సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు నిలువ ఉంచినట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. పోలీసులకు సమాచారం అందించే వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్,తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ , మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన 15 వాహనాల యజమానులు సరైన పత్రాలు చూపెట్టి తీసుకవెళ్ళవచ్చు

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 07 :** జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో వివిధ సందర్భాల్లో స్వాధీనం/సీజ్ చేసుకున్న మరియు రోడ్లపై వదిలివేయబడిన 15 వాహనాలను జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి వాహనాలలో 15 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు.ఆయా వాహనాల యజమానులు ఈ రోజు నుండి ఆరు నెలల లోపు సరైన ధృవపత్రాలు చూపించి వాహనాలను తిరిగి తీసుకువెళ్లవచ్చని,వాహన యజమానులు అందుబాటులో లేని పక్షంలో వారి కుటుంబ సభ్యులు సరైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకువెళ్లవచ్చని తెలిపారు.ఒకవేళ నిర్ణీత గడువులోగా ఎవరూ వాహనాలను తీసుకుపోని యెడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరు నెలల అనంతరం వాహనాలను వేలం వేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.వాహన యజమానులు సంబంధిత పత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటార్ వెహికల్ సెక్షన్‌ను సంప్రదించాలని సూచించారు.ఇతర సమాచారం కోసం 87126 56428, 90009 10619 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.నోట్ : ఆరు నెలలలోపు తీసుకుపోని వాహనాలను అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు వేలం వేయడం జరుగుతుంది.

## కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన బిఆర్ఎస్ నాయకులు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 6 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై బిజెపి నాయకులు చేసిన దాడిని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ ఎల్ రమణ తదితరులు ఖండించారు.బండి సంజయ్ గూండాలు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద పట్ట పగలు దాడి చేసి.. ప్రభుత్వ ఆస్తులను ద్వంసం చేయడం దారుణం! ప్రశాంతంగా ఉండే కరీంనగర్ రాజకీయాలను బండి సంజయ్ చెడగొడుతున్నారని మండిపడ్డారు.ద్వంసానికి పాల్పడ్డ గూండాలపై పీడీ యాక్ట్ పెట్టి.. వెంటనే అరెస్టు చేయాలని విమర్శించారు.ఆస్తుల ద్వంసానికి వారి నుంచే నష్ట పరిహారం వసూల్ చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహణ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 07 :** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో వరదల సమయంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు, మాక్ డ్రిల్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ.జానకి షర్మిల పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి,అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలని,సహాయక బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ.జానకి షర్మిలతో పాటు,అదనపు కలెక్టర్ కిషోర్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్,జిల్లా అధికారులు,తదితరులు ఉన్నారు.



# బిజెపి బిఆర్ఎస్ మధ్య విమర్శల మంటలు

**-బండిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన కౌశిక్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 7 :** బిఆర్ఎస్ బిజెపి పార్టీల మధ్య విమర్శల యుద్ధం కొనసాగుతోంది. గురువారం కరీంనగర్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పై విమర్శల వర్షం కురిపించారు.కెసిఆర్ కేటీఆర్‌లపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.కరీంనగర్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతిలో మూడు సార్లు బండి సంజయ్ చిత్తుచిత్తుగా ఓడిపోయాడని,కేవలం నరేంద్ర మోడీ వేవ్‌లోనే గెలిచాడని విమర్శించారు. భార్య మెడలో తాళిని కుదువబెట్టి ఎన్నికల్లో పోటీ చేశానని చెప్పిన బండి



సంజయ్ మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో 50 కోట్ల రూపాయలు ఎలా ఖర్చు చేశారని ప్రశ్నించారు.కరీంనగర్లో తన ఇంటికి కూతవేటు దూరంలో దోపిడీ జరిగితే ఇప్పటివరకు ఎందుకు సమీక్ష సమావేశం అధికారులతో నిర్వహించ లేదని ప్రశ్నించారు.కరీంనగర్‌ను స్మార్ట్ సిటీగా బోయినపల్లి వినోద్ కుమార్ గంగుల కమలాకర్ అభివృద్ధి చేశారని స్పష్టం చేశారు.కరీంనగర్‌కు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా చేసిందేమీ లేదని విమర్శించారు.బండి సంజయ్ తంబాకులో డ్రగ్స్ కలుపుకొని తింటున్నాడని తాముకూడా ఆరోపిస్తామని..విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**కరీంనగర్ సిపి పై ఫైర్**

కరీంనగర్ సిపి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.కరీంనగర్ పట్టణంలో జువెలరీ షాప్‌లో దోపిడీ దొంగలు తుపాకులతో బెదిరించి కిలో బంగారం ఎత్తుకెళ్తే ఇప్పటివరకు దొంగల్ని ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు .శాంతిభద్రతల పర్యవేక్షణలో సిపి ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. ఇటీవల ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ తో ఉన్న ఓ వాహనాల్లో దుండగులు వచ్చి హైదరాబాద్ కు చెందిన న్యాయవాది ని బెదిరించారని, ఈ విషయమై ఆయన పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారని ఈ విషయాన్ని సిపి ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.కరీంనగర్ దోపిడీ తర్వాత ప్రజలు బ్యాంకుఅధికారులు వ్యాపారులు భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు.డీజీపి సివి ఆనంద్ కరీంనగర్ సిపిని మార్చాలని, కొత్త అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ ఎజెండాగా మారిన దోపిడీ కేసు

**-కరీంనగర్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి బిజెపి నేతల యత్నం**

**-హుజురాబాద్‌లోను ఉద్రిక్తత**

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

ఆ దొంగలు ఎక్కడివారో తెలియదు.. కరీంనగర్లో పట్టపగలే ఓ జువెలరీ షాప్ లో చొరబడి సిబ్బందిని తుపాకులతో బెదిరించి కిలో బంగారాన్ని దోచుకెళ్లారు. ఓవైపు పోలీసుల విచారణ కొనసాగుతోంది. అయితే ఈ సంఘటన మాత్రం రాజకీయంగా జిల్లాలో ప్రకంపనలు లేపుతోంది. ఆ దొంగలకు కూడా తెలియదు ఇది ఇంత రాజకీయ ఎజెండాగా మారిందని. రాజకీయ వర్గాల్లో ఇప్పుడు ఈ అంశమే హాట్ టాపిక్ గా మారింది. కరీంనగర్లో జువెలరీ షాప్ లో జరిగిన దోపిడీ కేసును బి ఆర్ ఎస్ హైలైట్ చేసింది.



మొదట ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ జువెలరీ షాప్ కు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. తదనంతరం ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. మరుసటి రోజు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా కరీంనగర్ కు వచ్చారు. బాధితులతో మాట్లాడారు. పోలీసు వ్యవస్థ ప్రభుత్వం ఇక్కడ విఫలమైందని విమర్శలు చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇంటికి కూతవేటు దూరంలో దోపిడీ జరిగిందని, ఆయన ఎందుకు పట్టించుకోవడం లేదంటూ విమర్శలు గుప్పించారు. దీంతో ఈ వ్యవహారం రాజకీయ, వ్యక్తిగత విమర్శలకు దారితీసింది. అయితే బండి సంజయ్ దీన్ని తీవ్రంగా ఖండించారు. ఇదే సందర్భంలో ఓ పాత్రికేయుడు డ్రగ్స్ అంశాన్ని బండి సంజయ్ దృష్టికి తీసుకువచ్చాడు. కేటీఆర్ ఒక అబ్బకు పుట్టి ఉంటే.. తనపై చేసిన డ్రగ్స్ ఆరోపణలు నిరూపించాలంటూ సవాల్ చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం కరీంనగర్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి బండి సంజయ్ పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై, కరీంనగర్ సిపి పై తీవ్ర విమర్శలు చేశారు. అనంతరం ఆయన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయానికి వెళ్ళగా.. విషయం తెలుసుకున్న బిజెపి నేతలు కౌశిక్ రెడ్డి పై దాడికి ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డి వాహనంపై కర్రాలతో దాడి చేశారు. అద్దాలు పగలగొట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బిజెపి నేతలను చెదరగొట్టడంతో పాటు స్టేషన్కు తరలించారు. అనంతరం కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోగా.. ఇక్కడ కూడా బిజెపి నేతలు ఆయనపై దాడికి ప్రయత్నం చేశారు. పోలీసులు ఇక్కడ కూడా వారిని చెదరగొట్టారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య రాజకీయ పోరు దిశగా ఈ అంశం వెళ్తోంది. ఇరు వర్గాలు తగ్గేదేలే అన్నట్టుగా పరిస్థితి ఉంది. ఇది ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో అనే ఆందోళన నెలకొంది. కౌశిక్ రెడ్డి ఏది మాట్లాడినా అది వివాదం చేసే దిశగా ప్రత్యర్థులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారు. గతంలో కూడా ఆయన మాట్లాడిన మాటలు పలుసార్లు వివాదానికి దారి తీసాయి. అయితే కౌశిక్ రెడ్డి పై దాడికి ప్రయత్నం తో పాటు గంగుల కార్యాలయం పై దాడిని బి ఆర్ ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం

**-దాడి చేసిన దుండగులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**-హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 7 ;** కరీంనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై అక్కడి బిజెపి కార్యకర్తలు దాడికి పాల్పడడం



అమానుషమైన చర్య అని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. గురువారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై డ్రగ్స్ అంటూ అనేక ఆరోపణలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అపార్థం చేసుకొని దాడికి పాల్పడ్డారని అన్నారు. కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలకు పాల్పడడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. ఏమైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు అన్నారు. క్యాంపు కార్యాలయం పై దాడి చేయడంతో పాటు ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు బిజెపి పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

## కార్పొరేటర్‌కు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 5 :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వవార్డు కౌన్సిలర్ దేవనపల్లి చక్రపాణిని పలువురు ఘనంగా సన్మానించారు.వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపకులు మధుకర్ వైద్యుల ఆధ్వర్యంలో 18వ డివిజన్ కార్పొరేటర్ అయినా చక్రపాణిని ఎనిమిదవ కాలనీలో తొలిసారిగా కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసుంధర విజ్ఞాన వికాస మండలి అధ్యక్షులు చదువు వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కట్కూరి శంకర్ పాల్గొనడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(ముత్తారం) మే 7 :** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ యంత్ర ప్రతిష్టాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయినట్లు గౌడసంఘం నాయకులు తెలిపారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లమ్మ ఆలయంలో విగ్రహాల కొరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మరియు శీను బాబులు రెండు లక్షల 50వేల రూపాయలను విగ్రహాల ఏర్పాటుకు సహకారం అందించారు.ఈనెల 9వ తేదీ ఉదయం 9 గంటల 42నిమిషాలకు నక్షత్ర వృక్షం మిధున లగ్న పుష్కరాంశము నందు ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించబడు తుందని తెలిపారు.ఇందులో శ్రీజమదగ్ని ముని సమేత మరియు ఇతర విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది.విగ్రహా ప్రతిష్టాపన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును అని భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 07 :** రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఈరోజు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ..భక్తి శ్రద్ధలతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు పండుగలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో మెలగడం మంచి సంప్రదాయమని అన్నారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదని, అలాంటి సందేశాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అనవారు.జగిత్యాల రూరల్ మండలం పోలాసగ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, విద్యుత్‌శాఖ పిఏం కుసుమ్‌పై అన్నదాతలకు అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ పాల్గొన్నారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ పంపుసెట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిరుపేదలకుఇళ్లు మంజూరు చేస్తున్నామని,పేద మధ్యతరగతి ప్రజలకు అందరికి 200 యూనిట్ల ఉచితకరెంటు అందిస్తున్నామని, జగిత్యాల నియోజకవర్గం లో 78 వేల ఇళ్లకు ఉచిత కరెంట్ అమలు చేయడం జరుగుతుందన్నారు.పోలాస గ్రామంలో దాదాపు 1000ఇండ్లకు ఉచిత కరెంట్ గ్రామంలో 1800మందికి రేషన్ కార్డులు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.సోలార్ ఉపయోగంతో పర్యావరణానికి హాని కలగకుండా విద్యుత్ ఉత్పత్తి అవుతుందని,ప్రజలు నూతన అవకాశాలు ఉపయోగించుకోవాలన్నారు.మహిళా సమాఖ్య సభ్యులు ప్రమాదబాషాత్తు మరణిస్తే 10 లక్షల,సహజ మరణం 2 లక్షలు వస్తాయని,మహిళ సమాఖ్య లో సభ్యులుగా చేరి ప్రభుత్వం పథకాలు లబ్ధి పొందాలన్నారు. రాష్ట్ర ప్రజలకు అందరికీ 5 లక్షల చొప్పున ఇందిరమ్మ బీమా పథకం త్వరలో అమలు చేయబోతుందని,వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల నుండి పంట సాగు బడి అంశాలు నేర్చుకోవాలని రైతులు పంట సాగు పై పెట్టుబడి తగ్గించి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య,డిఏవో భాస్కర్, సర్పంచ్ శంకర్,ఎస్ఈ సుదర్శన్, ఏఎంసి ఛైర్మెన్ గద్దం నారాయణరెడ్డి, డిఈ గంగారం,ఏడిఏ తిరుపతి నాయక్, ఏడిఈ జవహర్ నాయక్,ప్రొఫెసర్ సుజాత,సైంటిస్ట్ రవి,నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జ్ యజమానులు నిబంధనలు పాటించాలి

**-గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలి**
**-ప్రతి లాడ్జిలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలి**
**-ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి**



చురకలు విలేకరి, ధర్మపురి, మే 7 : ధర్మపురి పట్టణ పరిధిలోని లాడ్జ్ యజమానులు పోలీసులు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాంనర్సింహారెడ్డి ధర్మపురి ప్రైవేటు లాడ్జ్ యజమానులను హెచ్చరించారు. గురువారం ధర్మపురి పోలీస్ స్టేషన్ లో లాడ్జ్ యజమానుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా లాడ్జ్ యజమానులు తప్పనిసరిగా నిబంధనలు అనుసరించాలన్నారు. లాడ్జిలో గదులు కేటాయించే ముందు ప్రతి అతిథి నుండి ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించి, వాటి వివరాలను రికార్డు చేయాలని ఆదేశించారు.లాడ్జ్ ప్రాంగణమంతటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,అవి నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ మార్గదర్శకాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అనుమానాస్పద వ్యక్తులకు గదులు కేటాయించడం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని, లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న లాడ్జ్ యజమానులు పోలీసుశాఖ సూచనలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఐ గురక మహేశ్ ,పోలీసు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతన్నల పరుగులు



**-ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం**
**-ధాన్యం రక్షణకు రైతుల ఉరుకులు పరుగులు**

చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మే 7 : రైతులు ఆరుగాలం శ్రమించి పంటసాగు చేయడం ఒక వంతు అయితే పండించిన ధాన్యం విక్రయించే వరకు కాపాడుకోవడం రైతులకు పెను సవాలుగా మారింది. గురువారం మెట్ పల్లి మండల వెల్లుల్ల, జగ్గసాగర్,ఆత్మకూర్, బండలింగాపూర్, కొండ్రికర్ల, కోనరావుపేటతో పాటు ఆయా గ్రామాల్లో భారీ ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం అన్నదాతలను ఆందోళన కలిగించాయి. సాయంత్రం ఆకాశంలో ఒక్కసారిగా వచ్చినా నల్లటి మబ్బులతో రైతులు పరుగులు తీశారు.కల్లాల్లో ధాన్యం రాశులను రక్షించుకోవడానికి రైతులు టార్పలిన్‌తో పరుగులు తీస్తూ ఈదురు గాలులతో ఆగమాగం అవ్వగా పలు చోట్ల ప్రభుత్వం సమకూర్చే టార్పలిన్ సరిపోక అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇలా అకాల వర్షంతో భారీ నష్టాలు రాకముందే కొనుగులు వేగవంతంచేసి ఆదుకోవాలని కోరుతున్నారు .ఓవైపు వరి ధాన్యం రాశులు,మరో వైపుచేతుకు రాబోతున్న మామిడి ఇలాంటి ఈదురు గాలులు అన్నదాతలకు మామిడి రైతులకు భారీ నష్టాన్ని చేస్తున్నాయనిఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

## డ్రైనేజీల్లో మాంసం వ్యర్థాలు వేస్తే

# షాపుల లైసెన్స్‌లు రద్దు

**-మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ డి.శ్రీనివాస్ గౌడ్**



చురకలు విలేకరి,మెట్‌పల్లి ,మే 7 : పట్టణ పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం ఆయన పట్టణంలోని దంపింగ్ యార్డ్, కంపోస్ట్ యార్డ్, ఎఫ్.ఎస్.టి.పి కేంద్రాలను సందర్శించి, పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు కీలక వార్డుల్లోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలు తమ ఇళ్ల నుండి వెలువడే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ ఆటోలకు మాత్రమే అందజేయాలని కోరారు. రోడ్లపై గానీ, కాలువల్లో గానీ చెత్త వేసి పట్టణాన్ని అపరిశుభ్రం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. మాంసం దుకాణదారులకు చికెన్, మటన్, ఫిష్ విక్రయదారులు తమ షాపుల నుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపై లేదా కాలువల్లో పారవేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యర్థాల వల్ల కుక్కలు గుమిగూడి ప్రజలకు హాని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే సదరు షాపుల లైసెన్సును తక్షణమే రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టీ.ఎం.సీ సోమిడి శివ, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను విమర్శించే స్థాయి

# బండి సంజయ్‌కి లేదు



**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 7 : కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్,సీఎం రేవంత్ రెడ్డి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. రేవంత్ ఏది మాట్లాడితే.. బండి సంజయ్ అదే మాట్లాడుతున్నారని తెలిపారు.బండి సంజయ్ తిట్టాల్సింది కేటీఆర్‌నా..రేవంత్ రెడ్డినా అని ప్రశ్నించారు.బంగారం షాపులో దొంగతనం జరిగితే ప్రభుత్వానికి బాధ్యత లేదా అనినిలదీశారు.రేవంత్‌ను సంజయ్ ఒక్కమాట కూడా ఎందుకు అనడం లేదని అన్నారు.భార్య పుస్తెలు అమ్మి పోటీ చేసిన బండి సంజయ్‌కు కోట్ల రూపాయలు ఎక్కడివని ఎమ్మెల్యే ప్రశ్నించారు.బండి సంజయ్‌కు రేవంత్ రెడ్డి డబ్బులు పంపిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్‌ను విమర్శించే స్థాయి కేంద్ర మంత్రికి లేదన్నారు.బండి సంజయ్‌కు దమ్ముంటే కేటీఆర్‌తో చర్చకు రావాలని సవాల్ విసిరారు.కేటీఆర్‌ను ఇష్టం వచ్చినట్టు తిడితే ఊరుకునేది లేదన్నారు. బండి సంజయ్‌ను కూడా తాము తిట్టగలమని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు

# కలగకుండా చర్యలు తీసుకోవాలి



**-హనుమాన్ పెద్ద జయంతి వేడుకలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు**
**-జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 7 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో ఈ నెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్న హనుమాన్ పెద్ద జయంతి మహోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కొండగట్టులో జయంతి ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ జయంతి వేడుకల సందర్భంగా వేలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, క్యూలైన్లు, మాలవిరమణ ప్రాంతాలు, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాలు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎలాంటి నేరాలకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ భద్రతా ఏర్పాట్ల పరిశీలనలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, ఎస్సై ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సీఐలు రవి, సుధాకర్, కరుణాకర్, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.